# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 29 - జూన్ - 2026 : పేజీలు 8


# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎల్ఏలే కీలకం...




**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం జూన్ 28 మనంన్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్ననేపథ్యంలోపార్టీ బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) అత్యంత కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమంలో బిఎల్ఏ లు, వార్డు ఇన్చార్జిల పాత్ర, రాబోయే స్థానిక సంస్థల్లో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలను గురించి వివరించారు. ఎన్నికల నిర్వహణలో బూత్ స్థాయి వ్యవస్థే పార్టీ విజయానికి బలమైన పునాది అవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు మీ ద్వారానే నడిపిస్తామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకోవాలని సూచిస్తూ, ప్రతి బీఎల్ఏ తమ పరిధిలోని ఓటర్ల వివరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూసే బాధ్యత మీపై ఉందని చెప్పారు. జూలై 14 వరకు కొనసాగనున్న డోర్ టు డోర్ ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధగా పాల్గొనాలన్నారు. ఒకవేళ మీ వల్ల పొరపాటున తప్పులు ఎక్కడైనా జరిగి ఉంటే వాటిని సవరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ ప్రక్రి యలో వార్డు ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం జరిగినా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా


మిగతా 2లో




## పిల్లల ఆరోగ్యమే భారతదేశానికి

# బలమైన పునాది



**✦ ఎంపీ అంబిక ✦ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం జూన్ 28 మనం న్యూస్ :** పిల్లల ఆరోగ్యాన్ని కాపాడే ప్రతి అడుగు... ఆరోగ్యవంతమైన భారతదేశానికి బలమైన పునాదని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నాడు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న నెహ్రూ మునిసిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి. దేవి తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ0 నుండి 5 సంవత్సరాలలోపు ప్రతిచిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. ప్రభుత్వం రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, నివాస ప్రాంతాలతో పాటు అనేక కేంద్రాల్లో ఉచితంగా పల్స్ పోలియో చుక్కలు అందుబాటులో ఉంచిందని,ఈ రెండు చుక్కలు చిన్నారులను పోలియో వంటి అంగవైకల్యానికి దూరంగా ఉంచి వారి భవిష్యత్తును సురక్షితంగా మారుస్తాయని, ఎంతటి పనులు ఉన్నా ఈరోజే మీ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు మనమంతా తోడ్పడదమన్నారు.ఈ కార్యక్రమంలోఅనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జశ్వంతరావు , ఎంహెచ్‌వో సునీత , జిల్లా ఇమ్యునైజేషన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ప్రసన్న భారతి , డెమో నాగరాజు , హెచ్ఈఓ గంగాధర్ , ఏఎస్ఓ ప్రవీణ్ , ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.






# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి




**పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు నిచ్చారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.**

**అనంతపురం జూన్ 28 మనం న్యూస్ :** అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులను ఆప్యాయంగా పలుకరించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఉదయాన్నే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన వారం దర్నీ అభినందించారు. అనంతరం ఆమె స్వయంగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించే బాధ్యత తీసుకోవాలని

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. అక్కడక్కడ కొందరు దీని పట్ల నిర్లక్ష్యం వహించడం వలన ఇంకా 100శాతం పోలియో నిర్మూలన సాధ్యం కాలేదన్నారు. అయితేఆ లక్ష్యానికి దగ్గరగా ఉన్నామని.. నిండైన జీవితానికి రెండు చుక్కలు వేయించాలన్నారు.

ఆదివారం రోజు పోలియో చుక్కలు వేయిం చుకోని వారికి సోమ, మంగళ వారాల్లో కూడా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరూ ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

- ❍ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- ❍ రాప్తాడు పీ.హెచ్.సీలో పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే
- ❍ 5ఏళ్ల లోపు పిల్లలు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించుకోవాలన్న సునీత

# ఎస్ఐఆర్ కింద ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ



**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 28 మనం న్యూస్ :** ఎస్ఐఆర్ – 2026 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 19,65,869 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగు తోందన్నారు. జిల్లాలో 2,226 మంది బిఎల్ఓలు ఉండగా, అందులో అందరు బిఎల్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 20,38,523 ఓటర్లు ఉన్నారని, అందులో ఆదివారం ఉదయం 8 గంటల వరకు 19,56,938 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని, ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు 19,65,869 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 8,931 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 96.44 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. అందులో ఈరోజు ఉదయం 8 గంటల వరకు 2,23,305 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోగా, సాయంత్రం 6 గంటల వరకు 2,69,643 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోగా, ఈరోజు మొత్తం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 46,338 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని (13.23 శాతం) అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లోభాగంగా15.06.2026నుండి 14.07.2026 వరకుబిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు జరుగుతుంది మరియు అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్ఏలు, రాజకీయ పార్టీలు సహకారాన్ని అందించాలన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

### పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది



**తనకల్లు, జూన్ 28 మనంన్యూస్:** తనకల్లుమండలం, కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొక్కంటి క్రాస్ నందు డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహిం చబడింది.ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది, డిప్యూటీ ఎంపీడీఓ ,వీ ఆర్ వో , సాయి బాబా స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ ప్రజల్లో పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి, నిండు జీవితానికి రెండే చుక్కలు...పోలియో చుక్కలు వేయించండి... అంగ వైకల్యం నుండి చిన్నారులను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ , వీ ఆర్ వో , ఎంపీహెచ్ ఈ వో వెంకట రమణ, ఎచ్ ఎస్ (ఎఫ్ ) శాంతి, మగ ఆరోగ్య కార్యకర్తలు, ఎంపీహెచ (ఎఫ్ ), సచివాలయ ఎఎన్ఎం ,ఎం ఎల ఎచ్ పి ,సీహెచ్వోలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీకార్యకర్తలు, సాయిబాబాస్కూల్విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎల్ఏలే కీలకం...

నష్టం ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. పార్టీ ప్రతిష్టను, గౌరవాన్ని పెంచుతూ, ప్రజల్లో బలమైన స్థానంలో ఉన్న వారికే భవిష్యత్‌లో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, ఆ నమ్మకాన్ని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లి అనుకూల ఓటును సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరి మోగించడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టరు ఇంఛార్జిలు పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపూడి మహబూబ్ బాషా, బుదురు తిప్పేస్వామి, భలే శంకర్,గుద్దిటి లోకేష్, రావుత్ రాజశేఖర్,ఎల్లప్ప, నాగరాజు నాయక్, జమీల్ ఖాన్,డబ్బిడి శివ,కావలి రవి తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరలో 208 కిలోలు జంబు ఫలంతో శ్రీ దత్తబాణలింగేశ్వర స్వామికి విశేష అభిషేకం

### – జంబు ఫలంతో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకరణ

**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని శ్రీ షి ర్డి సాయి బాబా దేవాలయం ఆవరణంలో ఉన్న శ్రీ దత్త బాణలింగేశ్వర స్వామి వారికి ఆదివారం 208 కిలోలు జంబు నేరేడు ఫలం (పండ్లు)తో విశేష అభిషేకం, అదే విధంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి జంబు ఫలంతో ప్రత్యేక అలం కరణ చేసినట్లు శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం కమిటీ సేవా ట్రస్ట్ నిర్వా హకులు తెలిపారు.208 కిలోలు జంబు నేరేడు పండ్లతో శ్రీ దత్తబాణ లింగేశ్వరస్వామికి విశేషఅభిషేకం జరిపి,అదేవిధంగా శ్రీ ఆంజనేయ స్వామికి జంబు నేరేడు పండ్లతో ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతినిచ్చి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.బాబా దేవా లయం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల విరాళంతో భక్తులకు అన్నదానం నిర్వ హించారు. ఈకార్యక్రమంలోఈప్రాంతవాసులేకాక,ఉమ్మడిఅనంతపురము జిల్లా,కర్నాటక లోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బ్యాగుల మోత... ఫీజుల వాత

### – చిన్నారుల వీపుపై పుస్తకాల బరువు... తల్లిదండ్రుల భుజాలపై ఫీజుల భారం




**గార్లదిన్నె జూన్ 28 మనం న్యూస్ :** హక్కుగా ఉండాల్సిన విద్య నేడు వ్యాపారంగా మారింది.భారమైన బ్యాగులు, భరించలేని ఫీజుల మధ్య బాల్యం నలిగిపోతోంది.తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త యూనిఫారాలు, కొత్త పుస్తకాలు, కొత్త ఆశలతో చిన్నారులు బడిబాట పట్టారు. ఎటు చూసినా సందడి కనిపిస్తోంది. కానీ ఆ చిరునవ్వుల వెనుక ఒక చేదు వాస్తవం దాగి ఉంది. పిల్లల వీపుపై పుస్తకాల భారం. తల్లిదండ్రుల భుజాలపై ఫీజుల భారం.ఒకప్పుడు బడికి వెళ్లడం పిల్లలకు పండుగ. ఇప్పుడు అనేక కుటుంబాలకు అది ఆర్థిక, మానసిక ఒత్తిడికి ప్రతీకగా మారుతోంది. పిల్లలు భారమైన బ్యాగులతో వంగిపోతుంటే, తల్లిదండ్రులు పెరుగుతున్న ఫీజుల కోసం అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. ఈ రెండు భారాల మధ్య నలిగిపోతున్నది బాల్యమే.

బ్యాగ్ బరువు బాల్యానికి శాపం...విద్యార్థి మోసే స్కూల్ బ్యాగ్ బరువు అతని శరీర బరువులో పది శాతానికి మించకూడదని పలు విద్యా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. అయినా అనేక పాఠశాలల్లో ఈ సూచనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి.ప్రతిరోజూ పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, ప్రాజెక్ట్ ఫైళ్లతో చిన్నారులు అవసరానికి మించిన బరువు మోస్తున్నారు. చిన్న వయసులోనే వెన్నునొప్పి, మెడనొప్పి, భుజాల నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎదుగుదల దశలో వెన్నెముకపై అధిక ఒత్తిడి పడితే భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు.టైం టేబుల్‌కు అనుగుణంగా పుస్తకాల వినియోగం, టర్మ్ వారీ పుస్తకాల విధానం, పాఠశాల లాకర్లు, డిజిటల్ పాఠ్యపుస్తకాల వంటి పరిష్కారాలు ఇంకా విస్తృతంగా అమలులోకి రాలేదు.

ఫీజుల భారం కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి...విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మారుస్తున్నారనే విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, డిజిటల్ క్లాస్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, రవాణా ఫీజు. పేర్లు మారుతున్నాయి. కానీ భారం మాత్రం తగ్గడం లేదు.పుస్తకాలు, యూనిఫారాలు, షూస్, బెల్ట్, స్టేషనరీని పాఠశాలలు సూచించిన దుకాణాల్లోనే కొనాలనే పరోక్ష ఒత్తిడి తల్లిదండ్రులపై మరింత భారం మోపుతోంది. మధ్యతరగతి కుటుంబాల నెలవారీ ఆదాయంలో పెద్ద భాగం విద్యకే వెచ్చించాల్సి వస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసి పిల్లలను చదివిస్తున్నాయి. విద్య భవిష్యత్తుకు పెట్టుబడే అయినా, అది అప్పుల భారంగా మారకూడదు.

మార్కుల పోటీలో మాయమవుతున్న బాల్యం...ప్రస్తుత విద్యా వ్యవస్థలో జ్ఞానం కంటే మార్కులు, ర్యాంకులకే ప్రాధాన్యం పెరిగింది. ఎల్ కె జి నుంచే హోంవర్క్, కోచింగ్, ఫౌండేషన్ కోర్సుల పేరుతో చిన్నారులపై ఒత్తిడి పెరుగుతోంది.ఆడుకోవాల్సిన వయసులో అసైన్‌మెంట్లు. ప్రశ్నలు అడగాల్సిన వయసులో బట్టీ చదువులు. సృజనాత్మకంగా ఆలోచించాల్సిన సమయంలో పరీక్షల పరుగులు. ఇలా బాల్యం క్రమంగా కనుమరుగవుతోంది.విద్య అంటే కేవలం మార్కులు కాదు. ఆలోచించే శక్తి, సమస్యలు పరిష్కరించే నైపుణ్యం, సృజనాత్మకత, మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే ప్రక్రియ. కానీ నేటి పోటీ ప్రపంచంలో ఈ మూల సూత్రం మరుగున పడుతోంది.

పర్యవేక్షణే పరిష్కారం...ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, డిజిటల్ తరగతులు, ఆధునిక బోధన, నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. అదే సమయంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ, బ్యాగుల బరువు, హోంవర్క్ పరిమితి, పుస్తకాల సంఖ్య వంటి అంశాలపై మరింత కఠిన పర్యవేక్షణ అవసరం.చట్టాలు రూపొందించడం మాత్రమే కాదు, అవి క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి.



విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చే విధానాలు అమలు కావాలి. సమిష్టి బాధ్యతతోనే మార్పు...ప్రభుత్వం ఫీజు నియంత్రణ వ్యవస్థను పారదర్శకంగా అమలు చేయాలి. బ్యాగుల బరువుపై తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి.పాఠశాలలు విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. టర్మ్ వారీ పుస్తకాల విధానం, లాకర్ సదుపాయం, డిజిటల్ లెర్నింగ్‌ను వేగంగా అమలు చేయాలి. హోంవర్క్, పరీక్షల ఒత్తిడి తగ్గించి ఆనందదాయక అభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలి.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలను వీడి వాటిని మంచి ప్రత్యామ్నాయంగా చూడాలి. పిల్లలను ఇతరులతో పోల్చకుండా వారి ఆసక్తులు, ప్రతిభ, సామర్థ్యాలను ప్రోత్సహించాలి. మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి.

భారంలేని బాల్యమే దేశ భవిష్యత్తు...పిల్లల చేతిలో పుస్తకం ఉండాలి. కానీ అది వారి బాల్యాన్ని మోసే భారంగా మారకూడదు. తల్లిదండ్రులు విద్య కోసం ఖర్చు చేయాలి. కానీ అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి రావద్దు.విద్య అనేది మార్కులు తయారుచేసే పరిశ్రమ కాదు. మనుషులను తీర్చిద్దే ప్రక్రియ. బ్యాగుల బరువు తగ్గినప్పుడే, ఫీజుల భారం నియంత్రణలోకి వచ్చినప్పుడే, మార్కుల కంటే మానవీయ విలువలకు ప్రాధాన్యం పెరిగినప్పుడే నిజమైన విద్యా వ్యవస్థ ఏర్పడుతుంది.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది. ఆ భవిష్యత్తుకు పునాది భారంలేని బాల్యం. ఒత్తిడిలేని విద్య మాత్రమే..



**జి. అజయ్ కుమార్**

## మానవ సేవయే మాధవ సేవ..సేవే మానవత్వానికి చిరునామా

### – గోరంట్లలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు శ్రీకారం– ప్రతి ఇంటి నుంచి ఒక సేవా సైనికుడు... సమాజ సేవే పరమావధి..రక్తదానం నుంచి విద్య, వైద్యం వరకు ప్రజలకు అండగా మానవత సంస్థ

**గోరంట్ల జూన్ 28 మనం న్యూస్ :** మానవ సేవయే మాధవ సేవ అనే మహోన్నత సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన లక్ష్యమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని కెంపుల కన్వెన్షన్ హాల్‌లో గోరంట్ల మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... మనిషి పుట్టినప్పుడు ఏమీ తీసుకురాడు... మరణించే సమయంలో ఏమీ తీసుకుపోడు. ఈ జీవితంలో మన వెంట వచ్చేది చేసిన పాపపుణ్యాలే అని పేర్కొన్నారు. తప్పులు చేయడం మానవ సహజమే అయినప్పటికీ, అదే తప్పును పదేపదే చేయడమే పాపమని, ప్రేమ, దయ, కరుణ, సేవాభావం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, అనారోగ్యంతో ఉన్నవారికి సహాయం చేయడం, పేద విద్యార్థులకు విద్యా తోడ్పాటు అందించడం వంటి సేవలే నిజమైన మానవత్వానికి ప్రతీకలని వివరించారు.ప్రతి కుటుంబంలో కనీసం ఒక సభ్యుడు మానవత సంస్థలో చేరి సమాజ సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం, పర్యావరణ



పరిరక్షణ, ఉచిత మార్చురీ ఫ్రీజర్ సేవలు, విద్యావైద్య సహాయం, నైతిక విలువల పెంపుదల వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గోరంట్ల మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.గోరంట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్‌గా దామోదర్ రెడ్డి, కన్వీనర్‌గా నాగరాజు, కో-కన్వీనర్‌గా నరేంద్రరెడ్డి,అధ్యక్షుడిగాపెద్దరాసుభక్తవత్సలం, గౌరవ సలహాదారులుగా జీవం సురేష్,కృష్ణారెడ్డి,కార్యదర్శిగారంగారెడ్డి,కోశాధికారిగాశివకుమార్, ఉపాధ్యక్షులుగాక్రిష్టప్ప,లక్ష్మీనారాయణ,ఎగ్జిక్యూటివ్‌సభ్యులుగా డీకేశ్రీనివాసులు, హర్షవర్ధన్ రెడ్డి, బాలకృష్ణ, దివాకర్ తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాటాల గోపి, రామాంజులరెడ్డి, మానవత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పాల్గొని సంస్థ సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు

# పొలాలు కలుషితం అవుతున్నాయనే ఆరోపణలు..కాలుష్య కాటుకు చోళసముద్రం విలవిల

కాలుష్యంపై గ్రామస్తుల ఆందోళన... వెంటనే విచారణ జరపాలని డిమాండ్



**లేపాక్షి, జూన్ 28,మనంన్యూస్:** లేపాక్షి మండలం చోళసముద్రం గ్రామ సమీపంలో హిందూపూర్‌లేపాక్షి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పాత టైర్ల నుంచి ముడి రబ్బరు, ఆయిల్, ఐరన్‌ను వేరు చేసే ప్రైవేటు కర్మాగారంపై స్థానిక రైతులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్మాగారం నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసన, వ్యర్థాల కారణంగా పరిసర ప్రాంతం మొత్తం కాలుష్యమయం అవుతోందని వారు ఆరోపిస్తున్నారు.వ్యవసాయ భూములన్ని విషవయం అవుతున్నాయి:రైతుల కథనం ప్రకారం, కర్మాగారానికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములపై నల్లటి ధూళి, వ్యర్థాలు పేరుకుపోతుండటంతో పచ్చని పంట పొలాలు క్రమంగా నల్లగా మారుతున్నాయి. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, భూమి సారవంతత దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనాధారమైన వ్యవసాయం ప్రమాదంలో పడుతోందని రైతులు వాపోతున్నారు.ఊపిరి కూడా పీల్చుకోలేకపోతున్నాం...గ్రామ ప్రజల ప్రకారం, కర్మాగారం నుంచి వెలువడే తీవ్రమైన దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంటోందని, ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.స్పందించని సంబంధిత అధికారులు... అయితే, ఇంతటి తీవ్ర ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు స్పందించడలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎప్పుడైనా తనిఖీలునిర్వహించారా?కర్మాగారానికి అవసరమైన పర్యావరణ అనుమతులు ఉన్నాయా? కాలుష్య నియంత్రణ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిస్తున్నారా?





అనేప్రశ్నలుఇప్పుడుస్థానికంగా చర్చనీ యాంశంగా మారాయి.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు ఒక్కటే... ప్రజల ఆరోగ్యానికి, రైతుల భూములకు నష్టం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు? కాలుష్యంపై ఫిర్యాదులు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? లేక ఎవరైనా అండదండలు ఉండటంతోనే ఈ వ్యవహారం ముందుకు సాగుతోందా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చోళసముద్రం గ్రామ ప్రజలు, రైతులు వెంటనే ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, కాలుష్య స్థాయిని పరీక్షించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, రైతుల భూములు, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇకనైనా స్పందించాలని కోరుతున్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధానమంత్రి పి వి నరసింహారావు జయంతోత్సవం

– మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** మడకశిర పట్టణం ఆదిరెడ్డిపాళ్యంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం భారత మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహారావు జయంతోత్సవంను ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు.ఈ సందర్బంగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పిం చారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలుగు నేల గర్వించదగ్గ ముద్దుబిడ్డ, నవభారత ఆర్థిక వ్యవస్థకు ఆద్యుడు, మాజీ ప్రధానమంత్రి 'భారతరత్న' స్వర్గీయ పి.వి. నరసింహారావు వారి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు.క్లిష్ట పరిస్థితుల్లో వారు చేసిన సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా నిలబెట్టాయన్నారు. వారి స్ఫూర్తి జాతికి ఎప్పటికీ మార్గదర్శకమని అయన పీవీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు టీవీఎస్ మంజునాథ్,మందలపల్లి నాగరాజు ,లోకేష్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోడిపల్లి మోహన్ కుమార్,మడకశిర పట్టణ అధ్యక్షుడు బాబు ప్రసాద్,నాయకులు సాయి సనత్, అనంత,శివ,తదితరులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాహితమే మహా సంకల్పంగా సమస్యలు పరిష్కారానికి చర్యలు

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** ప్రజాహితమే మహా సంకల్పంగా వారి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే,జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి తదితరులతో కలసి ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు, మహిళలు హాజరై వారి వారి సమస్యలతో కూడిన వినతిని ఎమ్మెల్యే కు సమర్పించారు.ప్రజల నుండి వచ్చిన వినతులను అయన పరిశీలించి వాటి పరిష్కరానికి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.



ఈసందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలనుండి వచ్చినవినతులను స్వీకరించడమే కాకుండా వాటిని సత్వరమే పరిస్కారం దిశగా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందనిఎమ్మెల్యేతెలిపారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు , ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన టిడిపి మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** మడకశిర మండలం పంచాయతీ కేంద్ర మైన కల్లుమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ నాగరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ చిన్నారులకు రెండు చుక్కలు పోలియోవేయించడంఅంగవికలత్వం నకుశాశ్వతపరిస్కారం రక్షణనన్నారు. చిన్నారి చిరునవ్వు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తొలి అడుగు పోలియో చుక్క లేన న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీలర్ మధుసూదన్, పెద్ద మూర్తి పంచాయతీ అధ్యక్షుడు కదిరి నరసింహమూర్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామలింగప్ప, కల్లుమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వినోద్,లిఖిత,అస్పత్రిసిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువుకు ఎంత దగ్గరగా వచ్చాం తెలుసా?

– 500 కోట్ల చెట్లను పెంచడం అవసరం పాఠకుల కోసం "మనమం" విశ్లేషణ



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** మృత్యువుకు మనం ఎంత దగ్గరగా వచ్చాం తెలుసా! ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలను పెట్టి పచ్చని చెట్లను పెంచి పోషించక పోతే మాత్రం జన జీవన స్రవంతి ప్రశ్నర్థంకంగా మారడం ఖాయమని నిపుణుల అంచనా.ఈ వేసవిలో మామూలు వేసవి కాదు, హెచ్చరికఈ రోజు బయట అడుగు పెడితే మాడిపోతున్నాం. ఉదయం 9 గంటలకే రోడ్లు నిప్పులు కక్కుతున్నాయి. ఫ్యాన్ గాలి చాలటం లేదు, ఏసీ లేనిదే బతకలేం అనే స్థితికి వచ్చాం. కానీ మనం ఎంతకాలం ఏసీలను ఆశ్రయిస్తాం?.నిప్పులు కక్కుతున్న నిజాలు: ఉష్ణోగ్రత పెరుగుదలలి: భారతదేశంలో 45లీసి సాధారణం అయిపోయింది. రాజస్థాన్, విదర్భలో 49లీసి దాటుతోంది. 56లీసి వద్ద మానవ మెదడు పని చేయడం ఆగిపోతుంది. 60లీసి కి చేరడానికి మనం చాలా దూరంలో లేము. ఏసీ పరిష్కారం కాదు: ఒక ఏసీ బయటకు వదిలే వేడి 10 చెట్లను నరికినంత ప్రభావం చూపుతుంది. మనం చల్లదనం కోసం భూమిని ఇంకా వేడెక్కిస్తున్నాం. చెట్లు ఎక్కడ?: భారతదేశానికి ఇప్పుడు తక్షణం 500 కోట్ల చెట్ల అవసరం ఉంది. 1970లో 40% ఉన్న అటవీ విస్తీర్ణం, ఇప్పుడు 21% కి పడిపోయిందిమనం ఏం కోల్పోతున్నాం? ఒక పెద్ద చెట్టు రోజుకు 4 మందికి సరిపడా ఆక్సిజన్ ఇస్తుంది. 20 ఏసీలకు సమానమైన చల్లదనాన్ని ఇస్తుంది. భూగర్భ జలాలను పెంచుతుంది. వర్షాలను ఆహ్వానిస్తుంది. కానీ మనం అభివృద్ధి పేరుతో నిమిషానికి 15 చెట్లను నరుకుతున్నాం.ఇది ప్రభుత్వ బాధ్యత





మాత్రమేనా? కాదు. ప్రతి పౌరుడి బాధ్యత. ఒక చెట్టు పెరిగి నీడ ఇవ్వడానికి 5 నుండి 7 ఏళ్లు పడుతుంది.అంటేమనం ఈరోజునాటితే, 2032లో ఫలితం చూస్తాం. ఇంకా ఆలస్యం చేస్తే, 60లీసి భూమిని మన పిల్లలకు అప్పగిస్తాం. ఇప్పుడేం చేయాలి? ఇదే సరైన సమయం ఇప్పుడు వర్షాకాలం మొదలైంది. భూమి తడిగా ఉంది. మొక్క నాటడానికిఇదేసరైనసమయం. మీరు చేయాల్సింది కేవలం 2:ఈ వర్షాకాలంలో 2 మొక్కలు నాటండి – మీ ఇంటి ముందు, స్కూల్లో, ఖాళీ స్థలంలో ఎక్కడైనా. వేప, రావి, మర్రి, చింత లాంటి దేశీయ చెట్లు నాటండి. నాటిన మొక్కను చంపుకోకండి నీళ్లు పోయండి. కంచె వేయండి. అది బతికేలా చూడండి. మనం మారకపోతే, ప్రకృతి మనల్ని యమలోకం లోకం వైపు మార్చడం ఖాయం.

**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్ తమ్మదేపల్లి,అమరాపురం మండలం.**

# గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం



**ఆత్మకూరు జూన్ 28 మనం న్యూస్ :** మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాలలో ఆదివారంపల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో లక్ష్మీనరసింహఇందులో భాగంగామండల కేంద్రం ఆత్మకూరులో వైద్యాధికారి సబిహాసుల్తానా ఎమ్మెస్ ఎం ఈ డైరెక్టర్ వెంకట్ నారాయణ ఎంపీడీవో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు మండలం నందు 37 కేంద్రాలలో 4236 మందికి పల్స్ పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు ఆత్మకూరు బస్టాండ్ వద్ద పంపునూరు ఆలయం నందు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు ఆయా పంచాయతీ గ్రామాలలోని వైద్య సిబ్బంది అధికారులు తెలుగుదేశం నాయకులు పాల్గొని పోలియో చుక్కలు వేశారు

# రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలి

- వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ కమిటీల ఏర్పాటుకు క్యాప్కో డిమాండ్
- కల్తీ ఆహారంపై కఠిన చర్యలు అవసరం
- గ్రామస్థాయి వరకు వినియోగదారుల ఉద్యమాన్ని విస్తరిస్తాం




**పుట్టపర్తి(విజయవాడ ) జూన్ 28 మనం న్యూస్ :** రాష్ట్రంలో వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీలు,వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ కమిటీలను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) చైర్మన్ జి. సురేష్ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం విజయవాడలోని ఎస్ఎన్ఆర్ హోటల్‌లో నిర్వహించిన క్యాప్కో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ఈ కమిటీల ఏర్పాటు జరగకపోవడం వల్ల వినియోగదారుల సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే కమిటీలను ఏర్పాటు చేసి సమర్థవంతమైన వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల సంఘాలను బలోపేతం చేసి, గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని విస్తరించేందుకు క్యాప్కో కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర వైస్ చైర్మన్ రాచర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖలో ఖాళీలను భర్తీ చేసి తనిఖీలు ముమ్మరం చేయాలని కోరారు.హానరబుల్ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, కొత్త జిల్లాల్లో వినియోగదారుల సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రస్తుతం పనిచేస్తున్న కేంద్రాలకు తగిన ఆర్థిక, పరిపాలనా సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శివమూర్తి మాట్లాడుతూ, త్వరలో గ్రామస్థాయి నుంచి వినియోగదారుల సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ కోదండ రాము వినియోగదారుల పరిరక్షణ చట్టం2019పై సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## రామాలయ పునర్నిర్మాణానికి దాతల ఉదార సహకారం

రూ.20 వేల విరాళాలు అందజేసిన భక్తులు

**నల్లచెరువు, జూన్ 28 మనంన్యూస్** : మండల కేంద్రంలోని శ్రీ రామాలయ పునర్నిర్మాణ పనులకు భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు.ఈ సందర్భంగా స్వర్గీయ మేకల రామచంద్ర కుమార్తె, ఉపాధ్యాయురాలు సునీత సోము (బీసీ సంక్షేమ శాఖ) దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు రూ.10,000 నగదు విరాళాన్ని అందజేశారు.అలాగే నల్లచెరువు ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, ప్రస్తుతం అనంతపురంలో విధులు నిర్వహిస్తున్న గడికట్ల రామచంద్ర తన వంతు బాధ్యతగా రూ.10,000 విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ రామాలయ పునర్నిర్మాణానికి ఉదారంగా విరాళాలు అందిస్తున్న దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు మరింత వేగంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పడుచూరి నగేష్ కుమార్, బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, దశరథ రామయ్య నాయుడు, వెంకట్ రెడ్డి, వేమయ్య, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, తలారి వినోద్, ఓబులప్ప, మేకల ఎల్లప్ప, రామాంజనేయులు, కె.సి. వెంకట నారాయణ, మేకల కృష్ణమూర్తి తదితరులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు సబ్ హెల్త్ సెంటర్స్ సందర్శన

- పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం పరిశీలన
- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మంజువాణి



**అమరాపురం,జూన్ 28,మనంన్యూస్:** అమరాపురం మండలంలో ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా డెప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ పిఎస్ మంజువాణి సుడిగాలి పర్యటన చేపట్టారు.ముఖ్యంగా ఆదివారం జరిగిన పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.అదేవిదంగా హేమావతి, అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె అకస్మికంగా తనిఖీలు చేపట్టారు.మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించారు. అస్పత్రి సిబ్బంది హాజరు తదితర వాటిపై ఆమె స్థానిక డాక్టర్లుతో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాటు పడాల్సిందిగా ఆమె పలు సూచనలు,సలహాలు నించ్చారు.ప్రస్తుతం వర్షాకాలంసందర్భంగాసీజనల్ వ్యాధులు వ్యాపించే పరిస్థితులు దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,పరిసరాలను శుభ్రంగా ఉండేలా స్థానిక సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది కలసి





సామన్వయంతోకృషిచేయాల్సిందిగా ఆమె డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రశీ డాక్టర్లు ఎస్.మనోహర్ నాయక్,అంబరీష్,హేమావతిడాక్టర్ భార్గవ్,ఆరోగ్య సిబ్బంది,యుడిసి త్రిలోక్ తదితరులు,పాల్గొన్నారు.



# స్వర్ణ నంది అవార్డు అందుకున్న చక్కబజన కళాకారిణి ఎస్. మనీష

మరింత సేవా భావంతో కళారంగంలో ముందుకు సాగుతానన్న ఎస్. మనీష

**అనంతపురం , జూన్ 28 మనంన్యూస్ :** కళారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా చక్కబజన కళాకారిణి ఎస్. మనీష కు స్వర్ణ నంది అవార్డు 2026 ప్రదానం చేశారు. మెగా ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణ నంది అవార్డ్స్ డైనమిక్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఈ వేడుకలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులను సత్కరించారు. చక్కబజన కళను పరిరక్షిస్తూ, ప్రోత్సహించడంలో ఎస్. మనీష చేసిన కృషిని గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారంతో గౌరవించారు.ఈ సందర్భంగా పలువురు కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంప్రదాయ కళల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎస్. మనీష తెలిపారు. కార్యక్రమాన్ని పి. సిరిషా రెడ్డి, మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఎండీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



# పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడుదాం

- పోలియో రెండు చుక్కలు చిన్నారుల పాలిట శ్రీరామ రక్ష
- ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం మన మందరం ప్రతి ఒక్కరు పాటుపడుదామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామిలు తెలిపారు.మడకశిర పట్టణంలో ఆదివారం పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.వారితో పాటు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ,శ్రీ సత్య సాయి జిల్లా డెప్యూటీ డిఎంఅండ్ ఎచ్ఓ పి ఎస్ మంజువాణి తదితరులు కలసి వారి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటు పడాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.పుట్టిన బిడ్డ నుండి 5 సమావత్సరాలు లోపు వయసు గల పిల్లలకు వేయించే ఈ రెండుచుక్కలు పిల్లలు పోలియో బారిన పడకుండా జీవితాంతం రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు. ఏది ఏమైనను 5సంవత్సరం లోపు వయసు ఉన్న ప్రతి ఒక్క పిల్లలకు తప్పకుండ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణం నకు సహకరిశీ చాల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలోస్థానిక ప్రభుత్వ అస్పత్రి వైద్యులు ,సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,ప్రజా ప్రతిని ధులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## జులై 1న జరిగే భూమానంద ఆశ్రమం 13వ వార్షికోత్సవవేడుకలకు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు ఆహ్వానం

– ప్రముఖ శుభ వాస్తు పండిట్ చందకచర్ల ధనుంజయ స్వామి



**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:** జులై 1న బుధవారం జరిగే మడకశిర పట్టణ సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానంద ఆశ్రమం 13వ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలకు ఆశ్రమం వ్యవస్థాపకులు,ప్రముఖ శుభ వాస్తు పండిట్ చందక చర్ల ధనుంజయ స్వామి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.ఆదివారం మడకశిర పట్టణంలోని మాజీ ఎమ్మెల్సీ నివాసంలో తిప్పేస్వామితో పాటు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి,అదేవిదంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ లను మర్యాదపూర్వకంగా కలసి ఆశ్రమం వార్షికోత్సవ వేడుకలకు తప్పక హాజరు కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ జులై 1న బుధవారం ఆశ్రమం 13వ వార్షికోత్సవంతో పాటు శ్రీ బ్రహ్మానంద మహర్షి 71వ జన్మదిన వేడుకలు సందర్భంగా వేదాంత మహా సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున యావన్మంది భక్తజనులు,ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ధనుంజయ స్వామి కోరారు.



# ధర్మవరంలో పల్స్ పోలియో చుక్కలు వేసిన కమిషనర్

**ధర్మవరం అర్బన్ జూన్ 28, మనం న్యూస్** : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య పాల్గొన్నారు. జననం నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు. జననం నుంచి





ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని పేర్కొన్న ఆయన, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

**– భూ సంరక్షణ విజ్ఞాని. డా కే రాజన్.**

**బళ్ళారి, జూన్ 28 మనం ప్రతినిధి:** మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా, ప్రకృతి ప్రసాదమైన, భూమిని రక్షించుకోవడంతోపాటు, సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని వ్యవసాయ సాగు చేయాలని, బళ్ళారి మట్టి మరియు నీరు పరిశోధన కేంద్రం ( ఐ సి ఏ ఆర్ ) విజ్ఞాని డా. రాజన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా హొళగొంద మండలానికి చెందిన, బాక్స్ చిన్న హట్టి గ్రామంలో కేంద్ర వ్యవసాయ పథకాలలో ఒకటైన, కేత్ బచావో ( వ్యవసాయ భూములను సంరక్షించుకో) అన్న పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులు ఆయన మాట్లాడారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుత కాలంలో వర్షాలు మితంగా పడుతున్నాయని, ప్రకృతి ప్రసాదాలైన భూమి మరియు జలాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని. విజ్ఞానం నుండి తగిన సలహా సూచనలు ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని పంట సాగు చేయడం వల్ల అధిక దిగుబడిని సాధించడమే కాకుండా తమ భూమిలోని సారాన్ని 10 కాలాలపాటు సంరక్షించుకోవచ్చు అన్నారు. అందుకు ఇలాంటి సదస్సులు కేంద్ర



ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ సాగు అందులోని మెలకువలు, జలాన్ని సంరక్షించుకోవడం లాంటి పలు అంశాలపై విజ్ఞానులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో బళ్లారి విజ్ఞానులు డా. ఎన్ ఎం అనూష, డా. సంజయ్ లతోపాటు పలువురు గ్రామానికి చెందిన రైతు సోదరులు ఈ సదస్సులో పాల్గొన్నారు. అవగాహన సదస్సులో రైతులు, మిర్చి పంట సాగు అందులోని లోప దోషాలు విజ్ఞాన్ లకు వివరించి సలహా సూచనలను పొందారు.

# విలేఖరి పై దాడికి యత్నం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**–దౌర్జన్యంను చేసిన అధికారులు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు.పై చర్యలు తీసుకోవాలి**

**కుందుర్పి, జూన్ 28 మనంన్యూస్ :** కుందుర్పి మండల ప్రజాశక్తి విలేకరి వైబి, హనుమంత రాయుడు ఉపాధిహామీ పథకంలో అవినీతిపైన వార్తను శనివారం రాసినది ఆ పత్రికలో ప్రచురితమైనది. ఈక్రమంలోనే ఈ వార్తను జిర్ణించుకోలేని ఏపీఓ మురళీధర్ విలేకరి హనుమంత రాయుడు పైన దౌర్జన్యం చేసి దాడికి యత్నం చేసి,ఆపై కులం పేరుతో దూషణ చేసినారు.తద్వార ఎపిఓ ఆయనపై ఎస్సీ , ఎస్టి, అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలిని కళ్యాణదుర్గం ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు,చెలిమప్ప, తాలూకా కార్యదర్శి, హరిబాబు, జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియాపై అధికార యంత్రాంగం చేస్తున్న దాడికి కుందుర్పి మండలంలో జరిగిన ఘటనను వివరించారు. కుందుర్పి మండలంలో ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు , కూలీల దగ్గర రూ.100లును లంచం ఎప్,ఎ, వసూలు చేస్తున్నారని ప్రజాశక్తి దినపత్రికలో విలేకరి హనుమంతరాయుడు కథనం రాశారున్నారు . తద్వారా ఈ కథనానికి ఆగ్రహించిన ఉపాధి ఏపీఓ, మరళిధర్ విలేకరి పైన దాడికి యత్నించారు. కులం పేరుతో దూషిస్తూ, నీ గురించి



తెలుసు, నీ సంగతి తెలుసు అంటూ బహిరంగంగా బెదిరించారు. విధులు నిర్వహిస్తున్న ఫోటోలు తీయకుండా అడ్డుకున్నారు. ప్రజాధనం దుర్వినియోగంపై ప్రశ్నించడం జర్నలిస్టు తప్పా?అని వున్నతాధికారులును ప్రశ్నించారు. కులం పేరుతో దూషించి, విలేకరిని బెదిరించడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రొవినేషన్ యాక్ట్ కింద నేరం కాదా? అన్నారు. నాకు తెలియదు" అని తప్పించుకుంటున్న ఏపీడీ బాధ్యత ఏంటి? అని ప్రశ్నించారు. బాధ్యుడైన ఉపాధి ఏపీఓ పై వెంటనే సస్పెన్షన్ వేసి సి ఎస్ టి అట్రాసిటీ ప్రొవినేషన్ యాక్ట్ కింద ఐపిసి సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేయాలిని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి, మధు, జేఏసీ మండల అధ్యక్షులు, కళ్యాణదుర్గం కురాకులపల్లి, గోపాల్, జేఏసీ కంబదూరు, మండలం అధ్యక్షులు, కృష్ణాపురం మారుతి, ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షులు, కుందుర్పి వన్నూరు స్వామి ,జేఏసీ బ్రహ్మసముద్రం మండల అధ్యక్షుడు,లు పాల్గొన్నారు.

# సమాజ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

**రాయదుర్గం జూన్ 28 మనం న్యూస్:** పట్టణంలోని స్వకుల శాలి సమాజ సత్రంలో ఆదివారం సమాజ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో సమాజ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యా వర్ధక సంఘం అధ్యక్షులు ఆనందరావు అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు గుడేకోట



శివకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 62 సంవత్సరాలుగా విద్యా వర్ధక సంఘం చేస్తున్న విద్యాదానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. స్వకుల సాలి సమాజ అధ్యక్షులు వెంకటేశులు ఉపాధ్యక్షులు సాయిప్రసాద్ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు 135 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి మహిళా మండలి అధ్యక్షులు విమల పూర్వ అధ్యక్షులు శశికళ ఉపాధ్యక్షులు చంద్రకళ సమాజ ప్రతినిధులు ఈరన్న, ఆంజనేయులు, కృష్ణమూర్తి, నాగరాజు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల బాలామృతం... కుక్కల పాలు..!

**– ఇంతకు ఆర్డీఓ కార్యాలయానికి బాలామృతం ప్యాకెట్ ఎలా వచ్చింది...?**



**ధర్మవరం అర్బన్, జూన్ 28, మనం న్యూస్:** చిన్నారుల పోషకాహారం కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే బాలామృతం ప్యాకెట్లు ధర్మవరం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కుక్కలు తింటుండటం ఆదివారం చర్చనీయాంశమైంది. చిన్నారులకు అందాల్సిన పోషకాహారం ఇలా రోడ్డున పడిపోవడం, కుక్కల ఆహారంగా మారడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన పలువురు, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేయాల్సిన బాలామృతం ప్యాకెట్లను నిర్లక్ష్యంగా ఆయా అంగనవాడి కేంద్ర నిర్వహణ పారేయడం వల్లే కుక్కలు వాటిని తీసుకొచ్చి తింటున్నట్లు చర్చించుకున్నారు. చిన్నారుల కోసం ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం జరిగిందనే విమర్శలువినిపిస్తున్నాయి.అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నారులకు చేరాల్సిన పోషకాహారం వృథా కాకుండా, పంపిణీ విధానాన్ని అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని కోరుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, బాలామృతం ప్యాకెట్లు అక్కడికి ఎలా చేరాయి. అనే వాటిపై విచారణ చేస్తే నిజాలు తెలుతాయి.

# పొలాలు కలుషితం అవుతున్నాయనే ఆరోపణలు.. కాలుష్య కాటుకు చోళసముద్రం విలవిల

**– కాలుష్యంపై గ్రామస్తుల ఆందోళన... వెంటనే విచారణ జరపాలని డిమాండ్**

**లేపాక్షి, జూన్ 28, మనంన్యూస్:** మండలంలోని చోళసముద్రం గ్రామ సమీపంలో హిందూపూర్-లేపాక్షి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పాత టైర్ల నుంచి ముడి రబ్బరు, ఆయిల్, ఐరన్‌ను వేరు చేసే ప్రైవేటు కర్మాగారంపై స్థానిక రైతులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్మాగారం నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసన, వ్యర్థాల కారణంగా పరిసర ప్రాంతం మొత్తం కాలుష్యమయం అవుతోందని వారు ఆరోపిస్తున్నారు.

**వ్యవసాయ భూములన్ని విషమయం అవుతున్నాయి**

రైతుల కథనం ప్రకారం, కర్మాగారానికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములపై నల్లటి ధూళి, వ్యర్థాలు పేరుకుపోతుండటంతో పచ్చని పంట పొలాలు క్రమంగా నల్లగా మారుతున్నాయి. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, భూమి సారవంతత దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనాధారమైన వ్యవసాయం ప్రమాదంలో పడుతోందని రైతులు వాపోతున్నారు.

**ఊపిరి కూడా పీల్చుకోలేకపోతున్నాం**

గ్రామ ప్రజల ప్రకారం, కర్మాగారం నుంచి వెలువడే తీవ్రమైన దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంటోందని, ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**స్పందించని సంబంధిత అధికారులు**

అయితే, ఇంతటి తీవ్ర ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎప్పుడైనా తనిఖీలు నిర్వహించారా? కర్మాగారానికి అవసరమైన పర్యావరణ అనుమతులు ఉన్నాయా? కాలుష్య నియంత్రణ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు ఒక్కటే... ప్రజల ఆరోగ్యానికి, రైతుల భూములకు నష్టం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు? కాలుష్యంపై ఫిర్యాదులు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? లేక ఎవరైనా అండదండలు ఉండటంతోనే ఈ వ్యవహారం ముందుకు సాగుతోందా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చోళసముద్రం గ్రామ ప్రజలు, రైతులు వెంటనే ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, కాలుష్య స్థాయిని పరీక్షించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, రైతుల భూములు, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇకనైనా స్పందించాలని కోరుతున్నారు.



# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-బుక్కపట్నం సచివాలయంలో డిజిటలైజేషన్ ప్రక్రియ పరిశీలన**

**-100 శాతం ఖచ్చితత్వంతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**పుట్టపర్తి, జూన్ 28మనం న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ



కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --2026)లో భాగంగా బుక్కపట్నం సచివాలయంలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను శ్రీ సత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ వో లు) నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ, స్కానింగ్, వెరిఫికేషన్, ఎన్యూమరేషన్ ఫారాల అప్‌లోడింగ్ విధానాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ఓటర్ల నమోదు, సవరణల డిజిటలైజేషన్‌లో 100 శాతం ఖచ్చితత్వం పాటించాలని, డేటా ఎంట్రీ మరియు వెరిఫికేషన్ సమయంలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలను అనుసరించాలని కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ, నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బి.ఎల్.ఓలు, ఎ.ఇ.ఆర్.ఓలు, ఇ.ఆర్.ఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ - మున్సిపల్ - విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తక్షణం ఆపాలి

**– రాజకీయపార్టీలు – ప్రజాసంఘాలు డిమాండ్**




**హిందూపురం (మనం న్యూస్) జూన్ 28:** హిందూపురం ట్రావెల్స్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఆదివారం రౌండ్ టేబులుసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర – కేంద్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ఏపీఎస్ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను, బస్టాండ్లను ప్రైవేటు వారికి అప్పజెప్పడం అనే అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఆర్టీసీ సంస్థకు ఆ బస్సులు అప్ప చెప్పాలని ఏ ఒక్క బస్టాండ్ ను ప్రైవేటు పరం చేయకూడదని ఆర్టీసీ ఆదాయంతో బస్టాండ్లలో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడము నష్టాలు వచ్చినా ప్రైవేటు వారికి ఆర్టీసీ సంస్థ ద్వారానే వారికి లాభం చేకూర్చే విధంగా అన్ని విధాలుగా ప్రైవేట్ సంస్థలు బాగు కోసమే ఈ ప్రైవేటీకరణ అని దుయ్యబట్టారు.దీని తోపాటు పురసేవలను కూడా మున్సిపల్ రంగంలో 975 673 జీవన ప్రకారం 14 పౌర సేవలను ప్రైవేటు వారికి ఇచ్చే ప్రయత్నం సిద్ధమవుతున్నారు. నీట్ అయోగ్య సంస్థ చెప్పినట్టుగా ప్రైవేటుపరం చేయడానికి ఈ జీవో ఇవ్వడం జరిగింది.ఇది జరిగితే పట్టణ ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడే పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలు పెంపు కారణంగా ప్రతి నిత్యవసర సరుకుల ధరలు భారీగా పెరిగిపోయాయి. పురసేవలు ప్రైవేట్ వారికి ఇస్తే పన్నుల భారం తీవ్రంగా ఉంటుంది. రాష్ట్రం మొత్తం ప్రైవేట్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు మంత్రులు ఎమ్మెల్యేలను కూడా ప్రైవేటు పరం చేయమని మేము కోరుతున్నాం. ప్రజల పక్షాన ప్రజలకు వ్యతిరేకంగా తెచ్చిన సంస్కరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం హిందూపురం రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కలిసి ఆందోళన కార్యక్రమాల నిర్వహించటానికి సమావేశం తీర్మానాలు చేసింది. ముందుగా 30 జూన్ 20 26న సంతకాల సేకరణ కార్యక్రమం అనంతరం ఈ కార్యక్రమం తీసుకున్న ముందుగా ప్రకటిస్తాం అని తెలియజేస్తున్నాం . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీలునాయకులు ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు బీఎస్పీ రాష్ట్ర నాయకులు శ్రీరాములు వైయస్సార్సీపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అమానుల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎరుకల శంకరయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపాల్ ,ఆల్ ఇండియా బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి

**– పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి**



**పరిగి, (మనం న్యూస్) జూన్ 28:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోని పరిగి మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగుంట పంచాయతీలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో టీడీపీ నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది సంయుక్తంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, "పోలియో రహిత భారతదేశ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఒక్క చిన్నారి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా తల్లిదండ్రులు సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలి" అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహమూర్తి, మాజీ పంచాయతీ అధ్యక్షులు బి. నాగరాజు, సీనియర్ టీడీపీ నాయకుడు తలారి చిన్న నరసయ్య, బీఎస్ ఆదినారాయణ, వెంకటేష్, రవి, పార్టీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం... ఆరోగ్యకరమైన భవిష్యత్ ను అందిద్దాం

**బొమ్మనహాల్ జూన్ 28 మనం న్యూస్:** 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్ పోలియో వేయిద్దాం మహమ్మారిని తరిమికొడదాం. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిద్ధారంపురం గ్రామంలో పోలియో దినోత్సవం కార్యక్రమం లో భాగంగా పోలియో చుక్కలు వేయు కార్యక్రమంను నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పకుండ పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు.పోలియో వ్యాధికి చికిత్స లేదు కానీ ముందు జాగ్రత్త గా వేయించే రెండు చుక్కలు బిడ్డకు శాశ్వత రక్షణ అని తెలిపారు.ఆదివారం ఆ గ్రామంలో 172 మంది పిల్లలకు చుక్కలు వెయడం జరిగింది.రెండు చుక్కలు నిండు జీవితానికి బంగారు భవిష్యత్ అని అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, శారద, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీ, ఆశా లు నాగవేణి తదితరులు పాల్గొన్నారు.






# పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ పార్థసారథి



**పరిగి (మనం న్యూస్) జూన్ 28:** పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణంలోని శ్రీ బీరలింగేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారథి. అదే విధంగా అంతకు ముందు ప్రాతః కాలంలోనే మడకశిర నియోజకవర్గం మడకశిర రూరల్ మండలం చందకచర్ల ఆంజనేయ స్వామిని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారిని దర్శించి తన చిరకాల స్వప్నమైన కేంద్రమంత్రి పదవి అబ్బడానికి వరమివ్వాలని మొక్కుబడి తీర్చుకొన్నట్లు నాయకులు, కార్యకర్తలు అభిమానులు చర్చించుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పి ఏపీఓ మురళీధర్ పై చర్యలు తీసుకోవాలి

**-విలేకరిపై ఏపీఓ దాడికి యత్నం..**

**-దాడిని తీవ్రంగా ఖండించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ ..**



**కుందుర్పి జూన్ 28 మనం న్యూస్ :** కుందుర్పి మండల ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఏపీఓ మురళీధర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలిని కళ్యాణదుర్గం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య, ఏపీడబ్ల్యూజేఎఫ్ , అధ్యక్షుడు డి.మస్తాన్, నాయకులు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దాడి యత్నంను ఘటనను ఏపి డబ్ల్యూజేఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. విలేకరి పై దాడికి యత్నించిన ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ అధికారి రవిబాబుకు వినతి పత్రంను డబ్ల్యూ జె ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ మీడియా ప్రతినిధులందరూ హాజరుకావాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ కళ్యాణదుర్గం అధ్యక్షుడు,డి, మస్తాన్ పిలుపునిచ్చారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలు



**బత్తలపల్లి, జూన్ 28 మనం న్యూస్:** చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని స్థానిక ప్రభుత్వ వైద్యుడు డా. అరుణ్ కుమార్ సూచించారు. ఆదివారం ప్రభుత్వం చేపట్టిన జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని బత్తలపల్లిలో నిర్వహించారు. 0 – 5 సంవత్సరాల చిన్నారులకు ప్రతి తల్లిదండ్రులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలియో చుక్కలు వేయించాలన్నారు. వీటితో భవిష్యత్తులో వారికి ఎలాంటి పోలియో సమస్యలు లేకుండా ఉంటాయని సూచించారు. మండల వ్యాప్తంగా పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి రూట్ ద్వారా వాటిని పర్యవేక్షించారు. మొదటి రోజు 3541 మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కారు- ద్విచక్ర వాహనం ఢీ.. ఇద్దరికీ గాయాలు



**బత్తలపల్లి, జూన్ 28 మనంన్యూస్ :** బత్తలపల్లి లోని అనంతపురం వై జంక్షన్ లో మలుపులో ఎదురెదురుగా వచ్చిన కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు గాయపడిన సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఆదివారం పోలీసుల కథనం మేరకు.. కదిరి మండలం దిగువపల్లికి చెందిన కాయల బాబు, కాయల ఉదయ్ కిరణ్ ద్విచక్ర వాహనంలో అనంతపురం వైపు వెళుతున్నారు. అనంతపురం వైపు నుండి కదిరి వైపు వెళుతున్న కారు రెండు అక్కడికి రాగానే ఢీకొన్నాయి ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న పై ఇద్దరు గాయపడటంతో వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దుగుమరిలో జలధికి తరలిన పీర్లు

**నార్పల జూన్ 28 మనం న్యూస్ :** దుగుమరి గ్రామం లోని గ్రామంలో సావిడి నందు కొలువైన పెద్ద కాసిం స్వామి, చిన్న కాసిం స్వామి, అక్బర్ వలి, చిన్న కుల్లాయి స్వామి పీర్లు అగ్నిగుండ ప్రవేశం చేసి ఆదివారం జలధికి తరలి వెళ్లాయి. పీర్లు అగ్నిగుండ ప్రవేశం దర్శించుకోవడానికి సమీప గ్రామాల నుండి దుగుమరి గ్రామానికి తరలి వచ్చారు. పీర్లు గ్రామ వీధుల్లో గ్రామోత్సవం చేసి జలధికి తరలి వెళ్లాయి. మకాన్ ముజావర్లు ఫాతేహా కార్యక్రమాలను నిర్వహించారు.



# బాధిత కుటుంబాలకు అండగా మాజీ మంత్రి పల్లె

–చెర్లోపల్లిలో మృతుల కుటుంబాలకు పరామర్శ..ఆర్థిక సాయం అందించి మనోధైర్యం నింపిన మాజీ మంత్రి

– టీవీ9 రిపోర్టర్ కేశవ తండ్రికి నివాళులర్పించిన పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి, జూన్ 28 మనంన్యూస్:** మండలం లోని చెర్లోపల్లి గ్రామంలో ఇటీవల వరుసగా జరిగిన విషాద ఘటనలతో బాధలో ఉన్న కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదివారం పరామర్శించారు. క్యాన్సర్ వ్యాధితో వారం క్రితం మృతి చెందిన బోలె బయన్న కు టుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన నీరు చిన్నిక్రిష్ణ కుమార్తె ప్రియదర్శిని (14) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.తదుపరి పుట్టపర్తి అర్బన్ టీవీ9 రిపోర్టర్ కేశవ తండ్రి చిన్న నరసింహులు అనారోగ్యంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను చంపేసిన భర్త

– ఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ నీలకంటేశ్వర ఎస్సై సుమన్





శెట్టూరు జూన్ 28 మనం న్యూస్ : మండలం మంగంపల్లి గ్రామంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిప్పేస్వామి, తన భార్య మమత (38)పై ఇనుప రాడ్డుతో తలపై దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన మమత అధిక రక్తస్రావంతో ఘటనాస్థలంలోనే మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం... మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదన్న ఆగ్రహంతో తిప్పేస్వామి ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడంతో కుటుంబ కలహాలు కాస్త రక్తపాతానికి దారితీశాయి. పట్టపగలే జరిగిన ఈ హత్యతో మంగంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఘటన సమాచారం అందుకున్న కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంటేశ్వర శెట్టూరు ఎస్సై సుమన్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. హత్య అనంతరం పరారైన నిందితుడు తిప్పేస్వామి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సెట్టూరు ఎస్సై సుమన్ తెలిపారు.

# పెంచలయ్య జ్ఞాపకార్థం సిమెంటు బెంచీలు ఏర్పాటు



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 28:** శ్రీ సత్య సాయి జిల్లా,హిందూపురం పట్టణం బాపూజీ నగర్ కు చెందిన మునిసిపల్ రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికుడు దివంగత బి. పెంచలయ్య జ్ఞాపకార్థం కర్ణాటక ఎల్లోడు గ్రామం శ్రీ ఆదినారాయణ స్వామి కొండ సన్నిధానంలో భక్తాదుల విశ్రాంతి కొరకు ఆయన కుటుంబ సభ్యులు సిమెంటు బెంచీలు రెండు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ఆదినారాయణ స్వామి వారి స్వామి దర్శనం కొండకు విచ్చేసే భక్తులకు కొండ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు విశ్రాంతి కొరకు దారి ప్రక్కన కూర్చోవడానికి సిమెంటు బెంచీలు తమవంతుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివంగత పెంచలయ్య సతీమణి చిట్టెమ్మ, కుమార్తె అల్లుడు లక్ష్మి నాగరాజు , కుమారుడు గంగాధర, శృతి దివ్య, సాయి చరణ్య, నారాయణమ్మ, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం



**అమడగూరు జూన్ 28 మనం న్యూస్ :** మండలం 10 గ్రామపంచాయతీలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం డాక్టర్ అపర్ణ గారి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది పల్స్ పోలియో చుక్కలు 0.5 సంవత్సరముల ఉన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని డాక్టర్ అపర్ణ మండల వ్యాప్తంగా గ్రామాల్లో వెళ్లి తిరిగి మాట్లాడి పల్స్ పోలియో చుక్కలు వేయించడం లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమిష్టి కృషితో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అపర్ణ మండలంలోని 0–5 సంవత్సరాల పిల్లలు 2955 మందికి గాను ఈ రోజు 2889 మందికి పోలియో చుక్కలు అందించారు. పోలియో అంగవైకల్యం రాకుండా నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇంకా ఏవైనా పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకపోతే సమీప ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అపర్ణ వైద్య సిబ్బంది అధికారులు తెలియజేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 30 ఏళ్ల నిరీక్షణకు ముగింపు - నూతన ఆలయంలో ఘనంగా మొహర్రం వేడుకలు.







**గుత్తి, జూన్ 28 (మనం న్యూస్):** గుత్తి మండలం కె. ఊబిచెర్ల గ్రామంలో మొహరం వేడుకలు ఈ ఏడాది నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామ ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా శాశ్వత ఆలయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పండుగను నిర్వహిస్తున్న గ్రామస్తులు, ఈసారి సొంతంగా ఆలయాన్ని నిర్మించుకుని మొహరం వేడుకలను వైభవంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది. గ్రామంలోని గుడి పెద్దలు కమిటీగా ఏర్పడి ఆలయ నిర్మాణానికి కృషి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. ఓబులేసు, మండల విద్యాధికారి రవి నాయక్, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పలు దఫాలుగా చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి సహకరించారు. దీంతో ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తై గ్రామ ప్రజల కల సాకారమైంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవి నాయక్ మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం గ్రామ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నో విజయాలలో ఇది ఒక నిర్ణయాత్మక విజయంగా నిలిచిందని అన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, వారి మనో వాంఛలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలను అభినందించారు. ప్రధానో పాధ్యాయుడు ఎం. ఓబులేసు మాట్లాడుతూ, గత రెండు సంవత్స రాలుగా గ్రామ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ సామా జిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిని ప్రగతి బాటలో నడిపించడం తన జీవితంలో చిరస్మరణీయమైన అనుభవమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామ పాఠశాలకు అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు రావడం సంతోషంగా ఉందన్నారు. వారి కృషి వల్ల విద్యార్థుల్లో మంచి మార్పు కనిపిస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారి రవి నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వందల ఏళ్ల మర్రిచెట్టు నేలకూలి రాకపోకలకు అంతరాయం

- బెస్తరపల్లి-వై.యస్, హోసకోటె మధ్య రోడ్డులో ఘటన .
- 3 గంటలు పాటు ట్రాఫిక్ స్తంభన.
- కిలోమీటర్ మేర కాలినడకన వెళ్లిన ప్రయాణికులు.
- వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల స్పందనతో రోడ్డుపై చెట్టును తొలగింపు





**కుందుర్పి జూన్ 28 (మనం న్యూస్):** వందల ఏళ్ల నాటి మర్రిచెట్టు నేలకొరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల పరిధిలోని బెస్తరపల్లి-వై.యస్, హోసకోటె గ్రామాల పెద్ద తోపు మధ్యలో కొన్ని వందల సంవత్సరాల చరిత్ర గల పెద్ద మర్రిచెట్టు ఆదివారం ఉదయం ఆకస్మాత్తుగా నేలకూలింది. దింతో దాదాపు 2 నుంచి 3 గంటల పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిం దని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రయాణికులు సుమారు 1 కిలోమీటరు వరకు కాలినడకన నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న బెస్తరపల్లి వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందించి. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని రోడ్డుపై పడిన భారీ మర్రిచెట్టు కొమ్మలను నరికి, వాటిని తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. బెస్తరపల్లి సమీపంలో రోడ్డుపై నేలకూలిన మర్రిచెట్టును తొలగిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు. కాగా విరిని ఆ గ్రామస్తులు ప్రజలు ప్రయాణికులు సేవాభావాన్ని చాటుకున్నారు అని హర్షించారు.



# ఇమామ్ ఆరోగ్యం కోసం రూ.30 వేల ఆర్థిక సాయం

– సాయం అందించిన నిసార్ యాసీన్

**నల్లచెరువు, జూన్ 28 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జామియా మస్జిద్ ఇమామ్ ప్రభుత్వ మండల ఖాజీ అమీర్ ఖాన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కదిరి ఎన్.వై.పి ఎస్. వ్యవస్థాపకుడు నిసార్ యాసీన్ ఖాన్ తన మానవత్వాన్ని చాటుతూ రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఇమామ్ ఆరోగ్య పరిస్థితి గురించి ఇతరుల ద్వారా సమాచారం తెలుసుకున్న నిసార్ యాసీన్, ఎలాంటి అభ్యర్థన కోసం వేచి చూడకుండా వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఇమామ్ అమీర్ ఖాన్ నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు. ఇమామ్ అమీర్ ఖాన్‌తో పాటు స్థానిక తెదేపా సీనియర్ నాయకుడు వాదులపల్లి అబ్దుల్ ఖాదర్ నిసార్ యాసీన్ సేవా దృక్పథాన్ని అభినందించారు.చిన్న వయసులోనే సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని అందుకు దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు, శక్తి ప్రసాదించాలని ప్రార్థించారు.అలాగే సమాజ సేవలో నిసార్ యాసీన్ చేపట్టే కార్యక్రమాలకు తాము కూడా అండగా ఉంటామని తెలిపారు.అనంతరం నిసార్ యాసీన్, వాదులపల్లి అబ్దుల్ ఖాదర్ ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వాదులపల్లి షఫీ, నజీర్, మత పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి భరోసా - రెండు పోలియో చుక్కలు

**కదిరి, జూన్28 మనంన్యూస్:** కదిరి నియోజకవర్గం, కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో డాక్టర్లు, స్థానిక నాయకులతో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు నుఆదివారం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చిన్నారులు వేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 98 శాతం పల్స్ పోలియో విజయవంతం

**నార్పల జూన్ 28 మనం న్యూస్ :** మండల వ్యాప్తంగా వైద్య సిబ్బంది ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా 98.21 శాతం పల్స్ పోలియో చుక్కలను విజయవంతం చేసినట్టు నార్పల వైద్యులు రవీంద్రనాథ్ చౌదరి, యామిమా భూషణ్ తెలిపారు. పోలియో చుక్కలను వేయించుకొని చిన్నారులను ఇంటింటికీ తిరిగి వైద్య సిబ్బంది పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని వారు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో రవీంద్రనాథ్ చౌదరి, యమిమా భూషణ్, అక్కులప్ప, బాలాజీ, జమీల బేగం, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





## స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు



**ధర్మవరం అర్బన్, జూన్ 28,మనం న్యూస్** స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మవరంలోని కళాజ్యోతి సర్కిల్‌లో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 140 మంది రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించించుకున్నారు. పరీక్షల్లో షుగర్ స్థాయిలు అధికంగా లేదా అసాధారణంగా ఉన్నట్లు గుర్తించిన వారికి స్పందన హాస్పిటల్‌లో మరోసారి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పందన ల్యాబ్ సిబ్బంది చందన, చలపతి, షారిక్, దిల్‌దార్ పాల్గొని సేవలు అందించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కుడో అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సిమ్స్ హాస్పిటల్ ఎండి

**-జిల్లా కమిటీని ఎన్నుకున్న ఉపాధ్యాయులు**





**కదిరి, జూన్28మనంన్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) కదిరి నందు గాండ్లపెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కుడో అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా స్టేట్ ప్రెసిడెంట్ ఆలూరి శశిధర్ ఆధ్వర్యంలో కమిటి ఎన్నిక జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా కుడో అసోసియేషన్ అధ్యక్షులుగా బి.నిసార్ యాసిన్ ఖాన్, సెక్రటరీ గా హరిప్రసాద్, ట్రెజర్ గా దీప్తి, జాయింట్ సెక్రటరీ గా శ్రావణి, కోఆర్డినేటర్ గా భార్గవ, ఈసీ మెంబర్లుగా బాబ్జాన్, పాపారాయుడు, బాబా ఫక్రోద్దిన్,సురేష్ బాబులు ఎన్నిక అయ్యారు. అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు ఓబుల్ రెడ్డి, చెన్నకేశవ కుమార్, రమణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కూడో అనే క్రీడ ఆంధ్రప్రదేశ్ లో కొన్ని ప్రాంతాల వరకే పరిమితమైనదని ఇప్పుడు ఈ క్రీడ ను సత్య సాయి జిల్లాకు పరిచయం చేయడం అంతేకాక కదిరి ప్రాంతంలో దీనికి పునాది పడడం చాలా ఆనందదాయకమైన విషయం అని తెలియచేశారు. నిసార్ యాసీన్ మాట్లాడుతూ కదిరి ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, క్రీడాభివృద్ధి కోసం ఎంతవరకు అయితే అంతవరకు సహాయ సహకారాలు అందించి కదిరి ప్రాంతం విద్యార్థులకు తగిన గుర్తింపు తీసుకురావడంలో తనవంతు కృషి చేస్తానని తెలియచేశారు. అనంతరం విద్యార్థుల యొక్క కూడో ఆట ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ,రాజు, చిన్నపయ్య, రెడ్డప్ప, హరూన్, రమణ, వెంకటరమణ నాయక్, శ్రీనివాసులు ఉపాధ్యాయులు, కూడో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## భారీగా పీర్ల ఊరేగింపు

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 28 మనం న్యూస్:** కళ్యాణదుర్గం పట్టణంలో మొహర్రం పండుగ ముగింపు సందర్భంగా పీర్ల నిమజ్జన ఊరేగింపు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి అలంకరించిన పీర్లను భక్తులు డప్పు , నృత్యాలు, నినాదాల మధ్య భారీ ఊరేగింపుగా ఏటు వైపు తీసుకెళ్లారు. పీర్లను చూసేందుకు పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఏటు పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొని ఊరేగింపును ఆసక్తిగా వీక్షించారు. ఊరేగింపు మార్గమంతా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.



## వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

**మడకశిర, జూన్ 28,మనంన్యూస్:** బెంగళూరు మహానగరంలో జరిగిన చిత్తూరు మాజీ ఎంపి జ్ఞానేందర్ రెడ్డి సోదరుని మనవడు కుమారుడి వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సి ఇసి సభ్యులు డాక్టర్ ఎం.తిప్పేస్వామి హాజరయ్యారు.నూతన వధు వరులను దీవించారు.ఈ సందర్భంగా ఇరు కుటుంబాల సభ్యులకు అయన శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం పెళ్లి భోజనంలో పాల్గొన్నారు.











## కదిరిలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విగ్రహావిష్కరణ

**– శ్రీకృష్ణ దేవరాయ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ,ఎమ్మెల్యే**
**– మనసున్న మహారాజు శ్రీకృష్ణదేవరాయలు : ఎమ్మెల్యే కందికుంట**



**కదిరి, జూన్28 మనంన్యూస్:** 15వ శతాబ్దంలో సామాన్యుల ఆలోచనలను అర్థం చేసుకున్న గొప్ప మనసున్న మహారాజు శ్రీకృష్ణదేవరాయలు, శ్రీకృష్ణదేవరాయల ఆలోచనలకు అనుగుణంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు హంద్రీనీవా కాలువలను తవ్వించారు. శ్రీకృష్ణదేవరాయల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే కదిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం పెట్టుకుంటామంటే అప్పటి వైసిపి ప్రభుత్వం కేసులు పెట్టింది. ఎక్కడైతే అవమానానికి గురయ్యారో అక్కడే తలెత్తుకొని సగర్వంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత జగన్ దే. గత వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కేసిన వారిలో మార్పు రాలేదు నిర్మాత్మకమైన రాజకీయాలు చేయడంలో వైసిపి విఫలం డబ్బులు ఉంటానో కులం ఉంటానో రాజకీయ నాయకులు కాలేరు. ప్రజల కష్ట, నష్టాలు పట్ల అవగాహన ఉంటేనే చిరకాలం నాయకుడిగా ఉంటారు రాష్ట్రంలో జరిగిన ఒక ఘటన తో వైసిపి రాజకీయాలు చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అంటగడుతున్నారు. పవన్ కళ్యాణ్ పై పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారు. జగన్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలి. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నది కూటమి ప్రభుత్వమే. కదిరిలో గొడ్డలి కొనుగోలు చేసి సొంత బాబాయ్ కూతను ఆపేసిన చరిత్ర జగన్ ది. జగన్ అరాచకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ:- 15వ శతాబ్దంలో సామాన్యుల ఆలోచనలను అర్థం చేసుకున్న గొప్ప మనసున్న మహారాజు శ్రీకృష్ణదేవరాయులని కొనియాడారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు హంద్రీనీవా కాలువలు త్రవించారని తెలిపారు. అంతే స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణ జలాలతో చెరువులకు నీళ్లు అందించారన్నారు. కదిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం పెట్టుకుంటామంటే అప్పటి వైసిపి ప్రభుత్వం కేసులు పెట్టిందన్నారు. ఎక్కడైతే అవమానాలు గురయ్యారో అక్కడే తలెత్తుకొని సగర్వంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గత వైసిపి అరాచక ప్రభుత్వాన్ని పాతాలోకంలోకి తొక్కేసిన వారిలో మార్పు రాలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. నిర్మాత్మకమైన రాజకీయాలు చేయడంలో వైసిపి విఫలమైందన్నారు. డబ్బులు ఉంటేనో కులం ఉంటేనో రాజకీయ నాయకులు కాలేరని ప్రజల కష్ట,నష్టాలు పట్ల అవగాహన ఉంటేనే చిరకాలం నాయకుడుగా ఉంటారన్నారు. రాష్ట్రంలో జరిగిన ఓ ఘటనతో వైసీపీ రాజకీయాలు చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అంటగడుతూ పని కట్టుకొని విమర్శలు చేస్తున్నారని జగన్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నది కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. కదిరిలో గొడ్డలి కొనుగోలు చేసి సొంత బాబాయ్ కూతను ఆపేసిన చరిత్ర జగన్ దే అన్నారు. జగన్ అరాచకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు.

## మానవ సేవయే మాధవ సేవ..సేవే మానవత్వానికి చిరునామా

**–గోరంట్లలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు శ్రీకారం**
**– ప్రతి ఇంటి నుంచి ఒక సేవా సైనికుడు... సమాజ సేవే పరమావధి..రక్తదానం నుంచి విద్య, వైద్యం వరకు ప్రజలకు అండగా మానవత సంస్థ**



**గోరంట్ల జూన్ 28 మనం న్యూస్:** మానవ సేవయే మాధవ సేవ అనే మహోన్నత సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన లక్ష్యమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని కెంపుల కన్వెన్షన్ హాల్‌లో గోరంట్ల మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... మనిషి పుట్టినప్పుడు ఏమీ తీసుకురాడు... మరణించే సమయంలో ఏమీ తీసుకుపోడు. ఈ జీవితంలో మన వెంట వచ్చేది చేసిన పాప--పుణ్యాలే అని పేర్కొన్నారు. తప్పులు చేయడం మానవ సహజమే అయినప్పటికీ, అదే తప్పును పదేపదే చేయడమే పాపమని, ప్రేమ, దయ, కరుణ, సేవాభావం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, అనారోగ్యంతో ఉన్నవారికి సహాయం చేయడం, పేద విద్యార్థులకు విద్యా తోడ్పాటు అందించడం వంటి సేవలే నిజమైన మానవత్వానికి ప్రతీకలని వివరించారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక సభ్యుడు మానవత సంస్థలో చేరి సమాజ సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, ఉచిత మార్చురీ ఫ్రీజర్ సేవలు, విద్యా--వైద్య సహాయం, నైతిక విలువల పెంపుదల వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా గోరంట్ల మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.గోరంట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్‌గా దామోదర్ రెడ్డి, కన్వీనర్‌గా నాగరాజు, కో-కన్వీనర్‌గా నరేంద్రరెడ్డి, అధ్యక్షుడిగా పెద్దరాసు భక్తవత్సలం, గౌరవ సలహాదారులుగా జీఎం సురేష్, కృష్ణారెడ్డి, కార్యదర్శిగా రంగారెడ్డి, కోశాధికారిగా శివకుమార్, ఉపాధ్యక్షులుగా క్రిష్టప్ప, లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డీకే శ్రీనివాసులు, హర్షవర్ధన్ రెడ్డి, బాలకృష్ణ, దివాకర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాటాల గోపి, రామాంజులరెడ్డి, మానవత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పాల్గొని సంస్థ సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



## గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం

**ఆత్మకూరు జూన్ 28 మనంన్యూస్:** మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాలలో ఆదివారంపల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో లక్ష్మీ నరసింహ ఇందులో భాగంగా మండల కేంద్రం ఆత్మకూరులో వైద్యాధికారి సబిహాసుల్తానా ఎమ్మెస్ ఎం ఈ డైరెక్టర్ వెంకట్ నారాయణ ఎంపీడీవో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. మండలం నందు 37 కేంద్రాలలో 4236 మందికి పల్స్ పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. ఆత్మకూరు బస్టాండ్ వద్ద పంపునూరు ఆలయం నందు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయా పంచాయతీ గ్రామాలలోని వైద్య సిబ్బంది అధికారులు తెలుగుదేశం నాయకులు పాల్గొని పోలియో చుక్కలు వేశారు.



## ఎస్సైని కలిసిన టిడిపి సీనియర్ నాయకుడు చలమయ్య యాదవ్

**శింగనమల జూన్ 28 మనంన్యూస్:** నూతన ఎస్సై ప్రసాదును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉల్లి కంటి పల్లి గ్రామానికి చెందిన చలమయ్య ఆదివారం మధ్యాహ్నం స్థానిక స్టేషన్లో ఎస్సైని కలిశారు. శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎస్ఐకి చలమయ్య వివరించారు. తాను కూడా రైతు కుటుంబంలో జన్మించి విద్యని అభ్యసించి ఈ స్థాయికి వచ్చానని ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని ఎస్ఐ తెలిపారు.



## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,జూన్ 28,మనంన్యూస్:** అతి పురాతనమైన,నొళశీబ రాజులు పాలించిన, ప్రసిద్ధి శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి జేష్ఠ మాసం రెండవ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు.ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాకుండా కర్ణాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో పల్స్ పోలియో విజయవంతం

**– 4,279 మంది చిన్నారులకు పోలియో చుక్కలు**

**– మిగిలిన వారికి ఇంటింటికీ వెళ్లి పంపిణీ మండల వైద్యాధికారి**

**లేపాక్షి, జూన్ 28, మనం న్యూస్:** మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగిందని మండల వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జననం నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 4,367 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా, మొదటి రోజే 4,279 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మిగిలిన చిన్నారులకు సోమవారం, మంగళవారం వారి ఇళ్ల వద్దకే వెళ్లి పోలియో చుక్కలు వేసి, వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ రోగనిరోధక దినోత్సవ పరిశీలకురాలు, సత్యసాయి జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ పద్మజ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల ఉప మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి నాగరాజు, బహుళ ప్రయోజనాల ఆరోగ్య విద్యాధికారి సుబ్రహ్మణ్యం, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు అందించిన సహకారానికి మండల వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.



## ఫైజు కుమారుడు అవేజ్ హకీఖా వేడుకలో పాల్గొన్న గుడ్డంపల్లి వేణు రెడ్డి

**లేపాక్షి, జూన్ 28, మనం న్యూస్:** లేపాక్షి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఫైజ్ కుమారుడు అవేజ్ హకీఖా శుభకార్యానికి పార్టీ హిందూపురం నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఫైజ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన వేణు రెడ్డి, చిన్నారి అవేజ్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ నిసార్, జిల్లా అధికార ప్రతినిధి అంజన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బింగిపల్లి భాస్కర్ రెడ్డి, మల్లన్న, మాధవ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా సమన్వయకర్త శ్యాంప్రసాద్ రెడ్డి, మండల మేధావుల విభాగం అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి, మండల క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాకీబ్, అంబేద్కర్ నవీన్, నాగరాజు రెడ్డి, వెంకట్ రెడ్డి, జేబీవులు, హరి, ఆచారి తదితరులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందించారు.



# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం : జేసీ విష్ణు చరణ్

**– 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలి : జేసీ**

**అనంతపురం , కలెక్టరేట్ జూన్ 28: మనం న్యూస్:** పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం కమలానగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలియోరహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. పిల్లలకు వేయించే ఈ రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా జీవితాం తం రక్షిస్తాయన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర వైద్యారోగ్య శాఖలు ఐదు సంవత్సరాల లోపు పిల్ల లందరికి ప్రాణాంతక వ్యాధి నుండి శాశ్వత రక్షణను అందించడానికి ప్రత్యేక పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలియోను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం నిర్వహణకు ముందస్తు చర్యలు తీసుకొని సిబ్బందికి వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 16 23 పోలింగ్ బూతులలో సుమారు 2, 83,430 మంది పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రధాన కూడళ్లు బస్టాండ్లు ,రైల్వేస్టేషన్, స్థానిక ప్రాథమిక కేంద్రాలు అంగన్వాడీలు మరియు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ, పట్టణ శివారు తదితర ప్రాంతాలలో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా పోలియో టీకాలు వేయడం జరుగుతున్నదన్నారు. దాదాపు 200 దేశాలలో పోలియో పూర్తిగా నిర్మూలించబడిందని అయితే ఒకటి లేదా రెండు దేశాల్లో ఇప్పటికీ ఈ వైరస్ ఉండడం వల్ల ప్రపంచం మొత్తం పోలియో రహితంగా మారే వరకు నిరంతర అప్రమత్తత, టీకాల పంపిణీ అవసరమని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలు అంగవైక ల్యాలకు గురికాకుండాకాపాడే విధంగా పల్స్ పోలియో బాధ్యతగా కార్యక్రమాలలో పాల్గొని విజయంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వారు విధి నిర్వహణలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. ఈ కార్యక్రమంలోడా .శ్రావణి , మున్సిపల్ ఎంహెచ్ఓ సునీత, ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్ హెచ్ ఈ ఓనాగలక్ష్మి , పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి బిడ్డకూ రెండు పోలియో చుక్కలు ప్రాణాలకు శ్రీరామరక్ష

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 28 మనం న్యూస్:** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో గోళ్ల గ్రామంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం కళ్యాణదుర్గం గోళ్ల ప్రతి బిడ్డకు వేసే రెండు పోలియో చుక్కలు వారి నిండు ప్రాణాన్ని కాపాడుతాయి అని టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు కళ్యాణదుర్గం మండలం 'గోళ్ల' గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలియో కేంద్రంలో చిన్నారులకు చుక్కలు వేయించిన అనంతరం టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు మాట్లాడుతూ చిన్నతనంలోనే పోలియో చుక్కలు వేయిస్తే పిల్లలకు జీవితాంతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబంలోని తల్లిదండ్రులు ఈ విషయాన్ని బాధ్యతగా తీసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు వైద్య సిబ్బందికి కీలక సూచనలు గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నారులకు నూటికి నూరు శాతం 100 పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పనిచేయాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. ముఖ్యంగా మొహరం పండుగ సందర్భంగా ఎవరైనా కేంద్రాలకు రాని యెడల, సిబ్బంది స్వయంగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. ?ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తలారి ఎస్వామి, దేవర్ల సురేష్, లింగమయ్య, నాగభూషణ, దాదులూరి సురేష్, తలారి రమణ, ఎద్దుల మల్లికార్జున, కురువ నారాయణ తదితరులు చురుగ్గా పాల్గొన్నారు.





## ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం...

**– శ్రీ సత్యసాయి జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘానికి నూతన పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**– పదవీ విరమణ 62 ఏళ్లకు పెంపుపై కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**గోరంట్ల, జూన్ 28 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా సొసైటీ ఫార్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవేర్టీ (సెర్ప్ )యల్ 1, యల్ 2, (మండల్ సమాఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్ ) మండల సమాఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గోరంట్ల మండల సమాఖ్య కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచిన కూటమి ప్రభుత్వానికి వెలుగు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యుల ఎంపిక, ఉద్యోగుల సమస్యలు, పే స్కేలు, క్యాడర్ ఫిక్సేషన్, మండల సమాఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్ లకు సొసైటీ ఫార్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవేర్టీ మానవవనరులు అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.అనంతరం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ. లక్ష్మణ, కార్యదర్శిగా సి. రామాంజులు, కోశాధికారిగా ఎ. శంకర్, ఉపాధ్యక్షుడిగా సి. చౌడయ్య, సహాయ కార్యదర్శిగా పి. ఆదినారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే ప్రతి నియోజకవర్గం నుంచి ఇద్దరు చొప్పున కార్యనిర్వాహక కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. నూతన పాలకవర్గం ఈరోజు నుంచి బాధ్యతలు స్వీకరించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.



## ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై క్షేత్రస్థాయిలో అధికారుల తనిఖీ

**గోరంట్ల, జూన్ 28 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), 158 పెనుకొండ నియోజక వర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి గోరంట్ల మండలం లోని మందలపల్లి గ్రామం బూత్ నెం. 226, బూడిద గడ్డపల్లి బూత్ నెం. 211లను సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద జరుగుతున్న ఫారాల పంపిణీ, ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించి బూత్ లెవెల్ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు బీఎల్ఓలు అందజేసిన ఫారాలను పూర్తిగా నింపి, ఫోటో అతికించి, సంతకం చేసి తిరిగి బీఎల్ఓలకు అందజేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల తహసీల్దార్, ఎన్నికల సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు...

**జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు వెంకటరమణ**



**రాయదుర్గం జూన్ 28 మనం న్యూస్:** పోలియో రహిత సమాజమే లక్ష్యమని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బి.వెంకటరమణ అన్నారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకి పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం గా పూర్తి చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ సూచించారు. కావున వెనుకబడిన వర్గాల ప్రజలు తమ పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గతంలో పోలియో మహమ్మారి వల్ల ఎందరో పిల్లలు వికలాంగులుగా మారిన విషయాన్ని గుర్తు చేసారు.భవిష్యత్తు తరాలను ఆరోగ్యంగా ఉంచడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన అన్ని పోలియో కేంద్రాలలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో లభించే ఈ ఉచిత పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని, ఏ ఒక్క పాప కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి అడ్మిన్ జాకీర్ హుస్సేన్ ఏఎన్ఎం ఆశ విజయలక్ష్మి యశోద తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు...

- పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో లక్ష్మీశంకర్
- 0-5 ఏళ్ల పిల్లలకు చుక్కలు తప్పనిసరి - అధికారుల పిలుపు
- "ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకూడదు" - ఎంపీడీవో



**కుందుర్పి జూన్ 28, మనం న్యూస్:** ప్రతి పిల్లవాడినికి 0-5సంవత్సరాల పిల్లులు జీవితాని రెండు చుక్కలు దోహదం పడుతాయని, యంపిడిఓ, ఈ, లక్ష్మి శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కుందుర్పిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఈ,లక్ష్మీశంకర్ పాల్గొని పిల్లుకు పోలియో చుక్కలు వేసారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు. తద్వారా "5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలి" అని ఆయన పిలుపు నిచ్చారు. బూత్ 21లో4,650మంది పిల్లలకు పల్స్ పోలియె చుక్కలు వేయాలిని లక్ష్యం కాగా, అయితే 4,390 మంది చిన్నారులుకు ఛక్కలును వేసామని వివరించారు. సోమవారం బూత్ 19లో 2,992మంది చిన్నారులుకు వేయాలన్నారు.ఈ క్రమంలోనే ఆశావర్కర్లు ప్రతి ఇంటికీ తిరుగుతూ మిగిలిన చిన్నారులుకు పోలియో చుక్కలు పూర్తి చేస్తామని వైద్యాధికారి తరుణ్ పేర్కొన్నారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించడంలో ఇటువంటి జాతీయ ఇమ్యూనైజేషన్ రోజులు ఎంతో కీలకమనిచెప్పారు, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు ను వేయించకుండా మిగిలిపోకుండా చూడాలని ఆయన కోరారు.ఫలితంగా ఈ కార్యక్రమం పిల్లలు కు మిరు చేరవేసే సేవలును ప్రశంసించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ తరుణ్ సాయి, ఎయన్,యం, సుధాలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు....

**ధర్మవరం అర్బన్, జూన్ 28 మనం న్యూస్:** చిన్నారి నిండు జీవితాలకు రెండు పోలియో చుక్కలు వేయించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరం ప్రాంతీయ వైద్యశాలలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో



మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు పాల్గొని జననం నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, పోలియో నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రి విజయవంతం చేయాలని కోరారు. జననం నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. దేశం పోలియో నిర్మూలనలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, పూర్తి రక్షణ కోసం ప్రతి ఏడాది నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. పోలియో రహిత భారత నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలియో రహిత భవిష్యత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 28 మనం న్యూస్:** ప్రతి చిన్నారికి సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 13వ వార్డు డిపియిపి పాఠశాలలో ఆదివారం చిన్నారులకు ఆయన పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమాజ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. పోలియో ఒకప్పుడు చిన్నారుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. ప్రభుత్వాల కృషి, వైద్య సిబ్బంది సేవలు, ప్రజల భాగస్వామ్యంతో దేశం పోలియో నిర్మూలన దిశగా గొప్ప విజయాన్ని సాధించిందన్నారు. ఆ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడం ఇప్పుడు మనందరి బాధ్యతన్నారు. 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరన్నారు.





ఇప్పటికే టీకాలు వేయించుకున్న పిల్లలకు కూడా పల్స్ పోలియో చుక్కలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం కేవలం ఆరోగ్య కార్యక్రమంగా కాకుండా, భవిష్యత్ తరాలను వికలాంగత నుంచి రక్షించే సామాజిక బాధ్యతగా చూస్తోందని వివరించారు. ప్రతి ఒక్క చిన్నారికి తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలన్న లక్ష్యంతో అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు అపోహలు, సందేహాలకు తావు ఇవ్వకుండా సమీప పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకెళ్లి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి నాగరాజు నాయక్, మాజీ కౌన్సిలర్ టశీకశాల హనుమంతు, మోపురి అశోక్, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్ కుమార్, మల్లికార్జున, ప్రహ్లాద, బట్టి తిప్పేస్వమి తదితరులు పాల్గొన్నారు.

# తమ విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**- సింగిల్ విండో అధ్యక్షుడు మేకల రామాంజనేయులు**

**ధర్మవరం అర్బన్ జూన్ 28 మనం న్యూస్:** బీఎల్‌వోలు తమ విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని గొట్లూరు సింగల్ విండో అధ్యక్షుడు మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరం మండలం తుంపర్తి గ్రామంలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) సూచించారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా మార్పుల దరఖాస్తులను నిబంధనల మేరకు సకాలంలో పరిశీలించి పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో చేర్చేలా ప్రత్యేక దృష్టి సారించాలని, అనర్హుల పేర్లను నిబంధనలకు అనుగుణంగా తొలగించాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా ఇంటింటి ధృవీకరణను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని బీఎల్‌వోలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాగిరెడ్డి, నాగరాజు రెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదానం

**అమడగూరు జూన్ 28.మనం న్యూస్:** మండలం గాజులపల్లి గ్రామం కూడలిలో ఉన్నటువంటి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమమునందు మలక వారి పల్లి తాండ వాస్తవ్యులైనటువంటి కాలే నాయక్ గారు వారి కుటుంబ సభ్యులు ఆశ్రమ నందు కాలే నాయక్ గారి కుమారుడైనటువంటి అఖిలేష్ నాయక్ 11 రోజుల కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
అఖిలేష్ నాయక్ కు ఆత్మ శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నామని వృద్ధుల తరపున అరుణ జ్యోతి తెలియజేశారు.

# లేపాక్షి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా బి. రాజు నియామకం

**లేపాక్షి, జూన్ 28, మనం న్యూస్:** లేపాక్షి మండలం భారతీయ జనతా పార్టీ ప్రధాన మండల కార్యదర్శిగా బి. రాజును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి వివిధ బాధ్యతల్లో పనిచేస్తూ సేవలందించానని, తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ స్వామి, మండల అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి తనకు ఈ బాధ్యత అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. ఇంతకుముందు కంటే మరింత ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి, సహకరించిన మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

